# అతడేనే నా సఖీ

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

ప్రియంవద గారు సంగీతం సమకూర్చగా శ్రీమతి.బాలసరస్వతి గారు పాడిన పాట అని సరస్వతిగారు తెలియచేస్తున్నారు

*అతడేనే నా సఖీ*

*అతడేనే ఓ సఖీ, అతడేనే నా సఖుడూ*

*అందరి కన్నుల దాగిన రేడూ*

*అతడేనే నా సఖీ*

*చిరు మువ్వల మురళినయి*

*ముద్దిడు ఆ పెదవులతో(2)*

*వేయివేల రాగాల లోకాల నేలూ (2)*

*శ్రీకరుడే నా మానస చోరుడే*

*ఓ సఖీ, ఓ సఖీ*

*అతడేనే నా సఖుడూ*

శిఖిపింఛము కదలి ఆడా

వెన్నెలలో విరిసేనే (2)

కనుసన్నల పిలచిన మేను పులకరించునే (2)

మోహనుడే నా మానస చోరుడే

అతడేనే నా సఖీ

అతడేనే నా సఖుడూ

అందరి కన్నుల

దాగిన రేడే